ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 21.04.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రైతుభరోసా రెండో విడత నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సాయంత్రం విడుదల చేశారు.

2. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఖండించారు.

3. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలైతే సమాజానికి జరిగే ప్రయోజనాలపై మేధావులు పెదవి విప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

4. రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారికి సర్ది చెప్పాలంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు.

**రైతు భరోసా**

రాష్ట్రంలోని రైతులకు రైతుభరోసాకు సంబంధించిన రెండో విడత నిధులను నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నస్తూర్‌పల్లిలో జరిగిన బహిరంగ సభలో 36 లక్షల 76 వేల 766 ఎకరాలకు సంబంధించి 45 లక్షల 11 వేల 947 మంది రైతులకు 2 వేల 206 కోట్ల రూపాయలకు పైగా నిధులను విడుదల చేశారు. మొదటి విడతలో రైతు భరోసా కింద 9 వేల కోట్ల రూపాయలు తొమ్మిది రోజుల్లోనే జమ చేశామని, ఇప్పటి వరకు రెండు విడతల్లో 5 వేల 700 కోట్ల రూపాయలు విడుదలచేశామని, మిగిలిన 3 వేల 300 కోట్ల రూపాయలు వచ్చే నెలలో ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అనంతరం సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు.

**డెస్క్**

**సీతక్క**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఉచిత బస్సు ప్రయాణ పథకంపై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఖండించారు. కేసీఆర్ వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ ఉచిత బస్ పథకం ద్వారా లక్షలాది మహిళలు ప్రతి రోజు ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుంటూ, ఉద్యోగాలు, విద్య, ఆరోగ్య సేవలు సులభంగా పొందుతున్నారని ఆమె వివరించారు.

**డెస్క్**

**బండి సంజయ్**

డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లు అమలైతే సమాజానికి జరిగే ప్రయోజనాలపై మేధావులు పెదవి విప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. నిన్న రాత్రి కరీంనగర్ లో నిర్వహించిన ''మేధావుల సదస్సు''లో బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...

**బైట్ ... బండి సంజయ్**

**పిటిసి, కరీంనగర్**

**పొన్నం**

తెలంగాణ రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎవరికీ మంచిది కాదని లేఖలో పేర్కొన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలు విద్వేషాలు రగిలించేలా ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు చొరవ తీసుకుని నేతలకు సర్దిచెప్పాలని పొనం ప్రభాకర్ కోరారు.

**డెస్క్**

**వాకిటి శ్రీహరి**

మఖ్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తయితే నారాయణపేట జిల్లాలో రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మఖ్తల్ మండలం, కాట్రేవుపల్లి సమీపంలో ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకంలో భాగంగా 120 కోట్ల

రూపాయలతో నిర్మిస్తున్న పంప్ హౌస్ పనులను అధికారులు, ఇంజనీర్లతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...

Byte: మంత్రి వాకిటి శ్రీహరి

పిటిసి, మహబూబ్ నగర్

**జూపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రాయోజిత, ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో ఇప్పటికే చేపట్టిన, ప్రతిపాదించిన పర్యాటక ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. హైదరాబాద్‌లోని పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో నిన్న సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డితో కలిసి మంత్రి పర్యాటకశాఖపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల్లో సుమారు 275 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పనుల పురోగతిని మంత్రి తెలుసుకున్నారు.

డెస్క్

**ఇంటింటికి నల్ల నీళ్లు...**

మంచిర్యాల జిల్లా, చెన్నూరు పట్టణంలో అమృత్ స్కీం ద్వారా 30 కోట్ల నిధులతో ఇంటింటికి మంచి నీరు అందించే పనులు పూర్తి అయినట్లు రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను పంపిణీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...

**సౌండ్ బైట్... వివేక్ వెంకటస్వామి**

**పిటిసి, మంచిర్యాల**

**కేబినెట్**

హైదరాబాద్ లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎల్లుండి మధ్యాహ్నం రాష్ట్ర మంత్రివర్గం సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**డెస్క్**

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, ఇందుకోసం రాత్రి, పగలు ఫ్లడ్ లైట్ల వెలుగులలో కూడా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. నల్గొండ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, మేయర్ బుర్రి చైతన్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రబీ ధాన్యం సేకరణపై మంత్రి కోమటిరెడ్డి సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ధాన్య కొనుగోళ్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఒక్క నల్గొండ నియోజక వర్గంలోనే 2 లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు.

పిటిసి, నల్గొండ

**సీతక్క**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లా, మల్లూరు గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ...

బైట్ ... సీతక్క

పిటిసి, ములుగు

**ప్రజా ఆశీర్వాద సభ - కేసీఆర్**

తెలంగాణ పునర్నిర్మాణం కోసం రాజకీయ శక్తులన్నీ ఏకమై జగిత్యాల వేదికగా ఉద్యమాన్ని ప్రారంభించాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు పిలుపునిచ్చారు. నిన్న రాత్రి జగిత్యాల మినీ స్టేడియంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ...

బైట్ ... కల్వకుంట్ల చంద్రశేఖరరావు

పిటిసి, జగిత్యాల

**బీజేపీ**

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రేపు హైదరాబాద్‌లో జన్ ఆక్రోష్ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. మహిళా రిజర్వేషన్ల అంశాన్ని దశాబ్దాలుగా అటకెక్కించిన కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ కార్యాలయం నుండి దోమల్‌గూడ మీదుగా ఇందిరా పార్క్ వరకు కొనసాగే ఈ యాత్రలో తెలంగాణ వ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర

మోదీ తీసుకొచ్చిన నారీ శక్తి వందన్ అధినియమాన్ని అడ్డుకున్న కాంగ్రెస్, ఇండీ కూటమి తీరును ఈ సభలో ఎండగడతామని రాంచందర్ రావు పేర్కొన్నారు.

**డెస్క్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రైతులు పండిచిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. జిల్లాలోని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ మాట్లడుతూ...

బైట్ ... గరిమా అగర్వాల్

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**కడియం కావ్య**

బ్యాంక్ లు అందించే రుణాలతో ఆర్థికంగా బలపడాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ఖాతాదారులను కోరారు. ఈరోజు జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ను ఈరోజు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ... పట్టణ ప్రాంతాలకే పరిమితమైన బ్యాంకు సేవలు ప్రస్తుతం గ్రామాలలో సైతం అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు.

పిటిసి, జనగామ

**సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే**

ఆసిఫాబాద్ జిల్లాలోని రైతులు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు చెప్పారు. కాగజ్ నగర్ పట్టణంలోని బీట్ మార్కెట్ లో కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, డిసిఒ మోహన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... త్వరలోనే మరొక కేంద్రాన్ని కౌటాల మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

పిటిసి, ఆసిఫాబాద్

**ఎస్ఐఆర్**

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల డిఈఓలు, ఈఆర్ఓలతో నిన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సమీక్ష జరిపారు. ఓటర్ల మ్యాపింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వలస జనాభా అధికంగా ఉండే పట్టణ ప్రాంతాలపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ డిఈఓ, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్లను ప్రత్యేక వ్యూహం రూపొందించాలని కోరారు. మ్యాపింగ్ ప్రక్రియను ఈ నెల చివరిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నలభై సంవత్సరాల లోపు మహిళా ఓటర్లను వారి తల్లిదండ్రులకు మ్యాప్ చేయాలని పేర్కొన్నారు. గేటెడ్ కమ్యూనిటీలు, రెసిడెన్షియల్ అసోసియేషన్లు మురికివాడల్లో బిఎల్ఓలతో కలిసి క్షేత్రస్థాయి సందర్శనలు చేయాలని ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలను ఆదేశించారు.

**డెస్క్**

**బీఆర్ఎస్ త్రిసభ్య బృందం**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ త్రిసభ్య బృందం ఢిల్లీలో పర్యటిస్తోంది. మాజీ మంత్రి హరీశ్ రావు, వినోద్ కుమార్, వద్దిరాజు రవిచంద్ర సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆర్యమా సుందరంతో నిన్న సాయంత్రం సుదీర్ఘంగా భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్‌పై రానున్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో, సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాలపై చర్చించారు. అలాగే పార్టీ ఫిరాయింపుల కేసులో అనుసరించాల్సిన తదుపరి న్యాయపరమైన వ్యూహాలపై ఆయనతో సంప్రదింపులు జరిపారు.

పిటిసి, హైదరాబాద్

**రేవంత్ నార్వే**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని నివాసం లో నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్యకార్యదర్శి శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

**డెస్క్**

**కాళేశ్వరం**

కాళేశ్వరంలో 198 కోట్ల రూపాయలతో ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిన్న భూమిపూజ చేశారు. 3కోట్ల 71లక్షల రూపాయలతో ఆర్టీసీ మోడల్ బస్టాండ్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. ఆయన వెంట పలువురు మంత్రులు అధికారులు ఉన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కాళేశ్వర-ముక్తీశ్వరాలయాన్ని సందర్శించి స్వామి వారికి పూజలు చేసిన

ముఖ్యమంత్రి... మంత్రుల బృందంతో కలిసి మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. అక్కడ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడారు.

డెస్క్